రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ విన్నర్స్ టీజీడబ్ల్యూఆర్‌జేసీ కాటారం జట్టుకు షీల్డ్ అందజేస్తున్న హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్

హ్యాండ్‌బాల్ విజేత కాటారం

- గర్ల్స్‌లో ఆసిఫాబాద్ జట్టు విజయం
- ముగిసిన అండర్-15 రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : హ్యాండ్‌బాల్ విజేతగా టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ కాటారం, రన్నర్స్‌గా టీడబ్ల్యూఎంఎస్ఎస్‌బీ కొత్తగూడెం, మూడోస్థానంలో టీజీడబ్ల్యూఆర్‌జేసీ కల్వకుర్తి, మహబూబ్‌నగర్, నాలుగో స్థానంలో ఏకశిల ఇంటర్నేషనల్ స్కూల్ మహబూబ్‌నగర్ నిలిచారు. గర్ల్స్‌లో టీడబ్ల్యూఎంఎస్ఎస్‌జీ ఆసిఫాబాద్ విజేతగా, జీహెచ్ఎస్ కరీమాబాద్ రన్నర్స్‌గా, మూడోస్థానంలో టీజీఆర్ఎస్ గర్ల్స్ బాలానగర్, మహబూబ్‌నగర్ జట్లు నిలిచాయి. వరంగల్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయిని విశాల్‌రెడ్డి మెమోరియల్ 7వ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్ అండర్-15 జేఎన్ఎస్‌లోని హ్యాండ్‌బాల్ కోర్టులో నిర్వహించారు. మూడు రోజులు జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఒలింపిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కైలాస్‌యాదవ్ మాట్లాడుతూ.. వరంగల్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ మాట్లాడుతూ.. క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అనంతరం విజేతలకు మెడల్స్ తో పాటు షీల్డ్స్ అందజేసి అభినందించారు. ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ శ్యామ్ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు పరిశోధనలు కొనసాగాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సామాజిక శాస్త్ర పరిశోధనలు కొనసాగాలని కాకతీయ విశ్వవిద్యాలయ ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు బలరాములు అన్నారు. కేయూ ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగాధిపతి పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం' చివరి రోజు రిపోర్ట్ రైటింగ్ అనే అంశంపై ఆయన మాట్లాడుతూ.. అన్ని సమస్యలకు మూలకారణం పేదరికమేనని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆకుతోట శ్రీనివాసులు, చీకటి శ్రీను, బుర్రి ఉమాశంకర్, వడ్డేపల్లి మోహన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు 28న డైట్‌లో డెమో, ఇంటర్వ్యూ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : జిల్లా, మండల స్థాయి రిసోర్స్‌పర్సన్లుగా పని చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు ఈ నెల 28న డైట్‌లో జరగనున్న డెమో, ఇంటర్వ్యూకు హాజరుకావాలని డీఈవో వాసంతి పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను రిసోర్స్ పర్సన్లుగా ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు.

20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : హనుమకొండ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాల్‌లో జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాల జిల్లా సదస్సు నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ పావని, బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, ఏఐసీటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు.

కాజీపేట చౌరస్తాలో గులాబీ దళపతి కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న నార్లగిరి రమేశ్, బీఆర్ఎస్ శ్రేణులు

ఐనవోలు : మాట్లాడుతున్న మండల కన్వీనర్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చందర్‌రావు

రజతోత్సవ సభతో బీఆర్ఎస్‌లో నూతనోత్సాహం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రమేశ్
- కాజీపేటలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కాజీపేట, ఏప్రిల్ 26 : ఎల్కతుర్తిలో గులాబీ దళపతి కేసీఆర్ నిర్వహించే బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభతో పార్టీకి తిరిగి పూర్వ వైభవం వస్తుందని రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్ అన్నారు. కాజీపేట చౌరస్తాలో పార్టీ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ 24 ఏండ్ల ప్రస్థానం ముగించుకొని 25వ వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అఫ్జల్, దువ్వ కనుకరాజు, నయీం జుబేర్, మర్యాల కృష్ణ, మాచర్ల ప్రభాకర్, కొండ్ర శంకర్, మైలారం శంకర్, ఇమ్మడి రవి, సిరిపాక కుమార్, మతిన్, నరేశ్, రాబర్ట్, విజయ్, శివప్రసాద్, సందీప్, శంకర్, రావుల దయాసాగర్, రాంచందర్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..

ఐనవోలు : రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కన్వీనర్ తంపుల మోహన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపల్లి చందర్‌రావు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు ప్రతి గ్రామం నుంచి వేలాదిగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ, మాజీ సర్పంచ్‌లు పల్లకొండ సురేశ్, కవాటి స్వామి, కంజర్ల రమేశ్, బరిగెల సదానందం, మాజీ ఉప సర్పంచ్ పట్టాపురం ఎల్లగౌడ్, నాయకులు తీగల లక్ష్మణ్, మరుపట్ల దేవదాసు, దుపెల్లి కొమురయ్య, శ్రీరామోజు సతీశ్, తాటికాయల కుమార్, గడ్డం రఘువంశీ, కాటబోయిన అశోక్, జన్ను సురేశ్ పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న గులాబీ శ్రేణులు..

కమలాపూర్ : మండలంలోని కమలాపూర్, ఉప్పల్, శనిగరం, గూడూరు, అంబాల, శ్రీరాములపల్లి, మాధన్నపేట, గూనిపర్తి, గోపాల్‌పూర్, వంగపల్లి, మర్రిపల్లిగూడెం, గుండేడు, కన్నూరు, భీంపల్లి గ్రామాల నుంచి రజతోత్సవ సభకు తరలేందుకు గులాబీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. వేలాదిగా తరలి వెళ్లేందుకు యువత, రైతులు, నిరుద్యోగులు, మహిళలు వాహనాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

దొంగతనానికి పాల్పడిన ఇద్దరి అరెస్ట్

ఆత్మకూరు, ఏప్రిల్ 26 : పెద్దాపురం గ్రామ శివారులో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరిని శనివారం అరెస్ట్ చేసినట్లు సీఐ సంతోశ్ తెలిపారు. ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన వనం కవిత, వరంగల్‌లోని చింతల్‌కు చెందిన ఇసంపెల్లి రాహుల్ గీసుగొండ మండలంలోని చింతలపల్లి టెక్స్‌టైల్ పార్కు సమీపం నుంచి ఇనుప వస్తువులను దొంగతనం చేసి ఆటోలో ములుగు జిల్లాలో అమ్మేందుకు వెళ్లున్నారు. వీటి విలువ సుమారు రూ.1.50లక్షలు ఉంటుందన్నారు. ఈ నెల 22న మండలంలోని కొత్తగట్టు శివారులో 22 కేజీల కాపర్ వైర్‌ను దొంగతనం చేసి వరంగల్‌లోని స్క్రాప్ షాపులో అమ్మినట్లు వారు తెలిపారు. ఈ కేసుల్లో నిందితులైన ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపామని, మరో ఇద్దరు దొంగల గురించి వెతుకుతున్నట్లు సీఐ చెప్పారు. ఎస్సై తిరుపతి ఉన్నారు.

మడికొండలో మరో ఇద్దరి అరెస్టు..

మడికొండ : కొంతకాలంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని ధర్మసాగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 23న రాంపూర్‌లోని గజ్జలబండ ప్రాంతంలో నివసిస్తున్న బానోత్ శంకర్ ఇంట్లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బీరువా పగలగొట్టి నాలుగు బంగారు కమ్మలు, వెండి వస్తువులు దొంగిలించారని బాధితుడు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు రెండు రోజుల్లోనే దొంగతనానికి పాల్పడిన హనుమకొండలోని యాదవ నగర్‌కు చెందిన లారీ డ్రైవర్ ధరావత్ గణేశ్, కడిపికొండలోని ఇందిరమ్మ క్వార్టర్సలో ఉంటున్న కారు డ్రైవర్ బానోత్ విజయ్ దొంగతనం చేసినట్లు గుర్తించారు. వీరు తమ బైక్‌కు టీఆర్ నంబర్ పెట్టుకొని, ఒంటరిగా ఉన్న ఇండ్లలో చొరబడి దొంగతనాలు చేస్తున్నారని చెప్పారు. నిందితులపై గతంలో కేయూసీ, సుబేదారి, మడికొండ పోలీస్ స్టేషన్లలో పలు దొంగతనాల కేసులు ఉన్నట్లు వివరించారు. సమావేశంలో ఎస్సైలు నరసింహారావు, జానీపాషా పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు అర్హత పరీక్ష

కమలాపూర్, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఈ నెల 27న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిత శనివారం తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు అర్హత పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి పరీక్ష, 2 నుంచి 4గంటల వరకు ఏడు నుండి పదో తరగతిలో ప్రవేశాలకు అర్హత పరీక్ష నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనుల్లో పురోగతి కనిపించాలి

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఏప్రిల్ 26 : గ్రేటర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పురోగతి కనిపించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం కార్పొరేషన్‌లో ఇంజినీరింగ్ అధికారులతో పలు అభివృద్ధి పనుల పురోగతి, తాగునీటి సరఫరాపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. లీకేజీలతో తాగునీరు వృథా అవుతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు లీకేజీలను అరికట్టాలన్నారు. కొత్త పైప్‌ల కోసం అంచనాలు రూపొందించాలన్నారు. తాగునీటి సరఫరా జరగని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఈఈలు శ్రీనివాస్, రవికుమార్, మాధవీలత, డీఈలు కార్తీక్‌రెడ్డి, సారంగం, రాజ్‌కుమార్, రంగారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సీఐలు రాజు, శ్రీధర్‌కు డీజీపీ అభినందనలు

సుబేదారి, ఏప్రిల్ 26 : వరంగల్ పోలీసు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు సార్ల రాజు, శ్రీధర్ గంజాయి రికవరీలో అత్యుత్తమ సేవలు అందించారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో వారికి డీజీపీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు మళ్లీ వాయిదా

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కొన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు విద్యార్థుల ఫీజు చెల్లించని నేపథ్యంలో ఈ నెల 28 నుంచి జరగాల్సిన కేయూ డిగ్రీ (రెగ్యులర్) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ పరీక్షలు, డిగ్రీ (బ్యాక్‌లాగ్) మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ పరీక్షలు మళ్లీ వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి పరీక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని, విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు గ్రహించాలని ఆ ప్రకటనలో వెల్లడించారు. మరిన్ని వివరాలకు www.kakatiya.ac.in లో చూడాలని కోరారు.

కేసీఆర్‌ను కలిసిన వాసుదేవారెడ్డి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో వాసుదేవారెడ్డి

హసన్‌పర్తి ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సూరం వాసుదేవారెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. పార్టీని నమ్ముకొని పని చేస్తున్న వారికి తప్పకుండా తగిన గుర్తింపు వస్తుందని కేసీఆర్ చెప్పారని వాసుదేవారెడ్డి తెలిపారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఘన స్వాగతం

మాజీ మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, ఏప్రిల్ 26 : జిల్లాలోని ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగణాన్ని పరిశీలించేందుకు శనివారం నగరానికి వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు కాజీపేట పట్టణం బాపూజీ నగర్ చౌరస్తాలో పార్టీ నాయకులు శనివారం ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు నార్లగిరి రమేశ్, గబ్బెట శ్రీనివాస్, దువ్వ కనుకరాజు, శివకుమార్, బెదరికోట రంజిత్, కాటాపురం రాజు, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి, అఫ్జల్, దానం, మార్యాల కృష్ణ, నయీం జుబేర్, మైలారం శంకర్, మాచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

నయీంనగర్, ఏప్రిల్ 26 : గ్రేటర్ 53వ డివిజన్‌లోని ఆదర్శకాలనీలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి అపర్ణాదేవి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో మొదటి మీడియేషన్ సెంటర్ ఆదర్శకాలనీలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, సహకరించిన కాలనీ వాసులకు అభినందనలు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ క్షమాదేశ్ పాండే, సెక్రటరీ సాయి కుమార్, ఎస్సై సదానందం, నర్సయ్య, దామోదర్, విద్యాసాగర్, వేణు, నరసింహస్వామి, ఇంద్రసేనారెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'వాట్సాప్ చాట్ బాట్'

హనుమకొండ, ఏప్రిల్ 26 : విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించేందుకు 'వాట్సాప్ చాట్ బాట్'ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు హనుమకొండ సర్కిల్ ఎస్ఈ మధుసూదన్‌రావు తెలిపారు. వినియోగదారులు తమ మొబైల్ నుంచి వాట్సాప్‌లో 7901628348 నంబర్‌లో కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఇలా భవిష్యత్తులో కంప్లైంట్ ఐడీతో వినియోగదారుడే సమస్యను ట్రాక్ చేసుకోవచ్చని అన్నారు. అలాగే www.tgnpdcl.com వెబ్ సైట్ వాట్సాప్ ఐకాన్ కనిపిస్తుందని ఆ ఐకాన్ క్లిక్ చేసుకొని చాట్ చేయొచ్చన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1912ని సంప్రదించి సేవలు పొందాలని కోరారు.

నూతన చట్టంపై అవగాహన పెంచుకోవాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య

దామెర, ఏప్రిల్ 26 : భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం దామెరలోని ఏఎన్ఆర్ గార్డెన్స్‌లో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలపై రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీ నుంచి గ్రామాల్లో సమగ్రసర్వే నిర్వహించి సమస్యలను ఆర్డీవో స్థాయి అధికారితో అక్కడికక్కడే పరిష్కరించి రైతుల వివరాలతో కూడిన చార్ట్ ప్రదర్శిస్తామన్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. 2020లో జిల్లాలో రైతుల నుంచి వచ్చిన సాదాబైనామా దరఖాస్తులు 40వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయని, చట్టంలోని సెక్షన్ 6కింద వాటిని పరిష్కరించే అవకాశం లభించిందని తెలిపారు. అనంతరం భూ భారతి చట్టంపై పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో నారాయనణ, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో కల్పన, ఏడీఏ రవీందర్‌రావు, మండల ప్రత్యేకాధికారి బాలరాజు, ఆర్ఐలు భాస్కర్‌రెడ్డి, సంపత్‌రావు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్‌లో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ రైతులకు చట్టం విధి విధానాలు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయాధికారి యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద-సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వెటర్నరీ వైద్యుల సేవలు అమూల్యమైనవి

హనుమకొండ, ఏప్రిల్ 26 : మూగజీవాలకు వైద్యం చేస్తున్న వెటర్నరీ డాక్టర్ల సేవలు అమూల్యమైనవని టీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు అన్నారు. శనివారం నక్కలగుట్టలోని డీసీసీ బ్యాంకు ఆడిటోరియంలో తెలంగాణ వెటర్నరీ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా (టీవీఏ) ఆధ్వర్యంలో కార్యాదర్శి డాక్టర్ రాముల అధ్యక్షతన జరిగిన ప్రపంచ పశు వైద్య దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మహబూబాబాద్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధికారి విజయభాస్కర్, ములుగు జిల్లా అధికారి కొమురయ్య, టీజీవో జిల్లా అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎంజీఎం దగ్గరున్న వెటర్నరీ అసోసియేషన్ బిల్డింగ్ సమస్యను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పశు వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో టీవీఏ కోశాధికారి డాక్టర్ బాలాజీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, కృష్ణమూర్తి, ప్రకాశ్, శ్రీనివాస్, రవికుమార్, గోపాల్ రావు, వినయ్, రాజేశ్, నరేశ్, విజయ, నాగమణి, ఊర్మిళ, మాలతి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని బీసీ మేధావుల వేదిక వరంగల్ జిల్లా సమన్వయ కర్త మండల పరశురాములు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం రెండో గేట్ వద్ద నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బిల్లు ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో కేయూ పరిశోధకులు బూర రమేశ్, సోమ రాజ్, ప్రవీణ్, గౌతమ్, మధు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సమ్మర్ స్పెషల్ ఆఫర్
★ శ్రీశైలి బ్యూటీ పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

CHANGE OF NAME
I, SHANTHIKIRAN M Employed as PGT in English at TGMS, Narmetta, Jangaon District, T.G, India. I Have changed my Name From SHANTHIKIRAN MAMINDLAPALLY to SHANTHIKIRAN M for all purposes.

WANTED
jobs Apply Now!
★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

CHANGE OF NAME
★I, the undersigned LAVANYA BODIGE W/o KUMAR R/o H.No. 1-9-970, Postal Colony, Adalath, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.G., India. Has changed my name from VEDLAKOND SANGEETHA (Old Name) to LAVANYA BODIGE (New Name) for all purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

క్రీడా శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 26 : వేసవి క్రీడా శిబిరాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం ఇండోర్ స్టేడియంలో ఏర్పాట్లతో పాటు స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మే 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వేసవి క్రీడా శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. 6 రకాల క్రీడల్లో నెల రోజుల పాటు క్రీడాకారులకు శిక్షణ ఇవ్వనున్న నేపథ్యంలో అవసరమైన క్రీడా సామగ్రిని సమకూర్చుకోవాలని సూచించారు. అలాగే కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల చాంబర్లకు మరమ్మతు చేయించాలని ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలోని వివిధ చాంబర్లను ఆమె పరిశీలించారు. దెబ్బతిన్న ఫ్లోరింగ్, తాగునీటి వసతి, మరుగుదొడ్లకు మరమ్మతు చేపట్టాలన్నారు. దెబ్బతిన్న కుర్చీలు, టేబుళ్ల స్థానంలో కొత్త వాటిని, అవసరం ఉన్న చాంబర్లలో కంప్యూటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఈఈ రవికుమార్, డీఈలు రాజ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి, జేఏవో సరిత, జగదీశ్వరి, సూపరిటెండెంట్ రావుల అనంద్, ఏఈలు రాగి శ్రీకాంత్, నరేశ్ పాల్గొన్నారు.

కూలీలకు గాయాలు

కమలాపూర్, ఏప్రిల్ 26 : మండలంలోని వంగపల్లి గ్రామంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో కూలీలకు తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. వంగపల్లికి చెందిన కూలీలు మిర్చి ఏరేందుకు పనికి వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ట్రాక్టర్ ట్రాలీ ఒకవైపు వంగిపోయి దారి పక్కన ఉన్న తాటిచెట్టుకు ఒరిగింది. దీంతో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్న కూలీలు కిందపడిపోయారు. నర్మద, మంజుల, సరిత, వెంకటమ్మ, కొమురమ్మ, సాంబలక్ష్మికి గాయాలైనట్లు చెప్పారు. వారిని 108 వాహనంలో చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

శాయంపేట, ఏప్రిల్ 26 : మండలంలోని గోవిందాపూర్‌లో అప్పులు, కుటుంబ కలహాలతో ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేశ్ శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన బొత్త సదయ్య(35) అప్పులు చేయడంతో కుటుంబంలో గొడవలు జరిగేవి. అప్పు తీర్చే విషయంలో మనస్తాపానికి గురైన సదయ్య ఈ నెల 25న పురుగుల మందు తాగగా, ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య వనక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : ఉపాధ్యాయుల ప్రతి సమస్యను పరిష్కరించే సంఘం పీఆర్టీయూటీఎస్ అని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. హనుమకొండ పీఆర్టీయూటీఎస్ భవన్ ప్రమోషన్లు రాని భాషా పండితులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీని కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి భాషా పండిట్లకు ప్రమోషన్ ఇప్పిస్తానన్నారు. త్వరలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌లోకి మార్పించడానికి ప్రయత్నిస్తామని, నగదు రహిత హెల్త్‌కార్డులను ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా ఇప్పిస్తానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండల తిరుపతిరెడ్డి, పలిత శ్రీహరి, జిల్లా అధ్యక్షుడు అలీ, రాష్ట్ర బాధ్యులు లక్ష్మీనారాయణ, నడికూడ మండల విద్యాధికారి హనుమంతరావు పాల్గొన్నారు. రాష్ట్రీయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో భాషా పండితులు ఎమ్మెల్సీని కలిసి సమస్యను విన్నవించారు. అనంతరం అబ్దుల్లా మాట్లాడుతూ.. పదోన్నతులు పొందని భాషా పండితులు అధైర్యపడొద్దని సంఘం ఎమ్మెల్సీ సహాయంతో వంద శాతం పరిష్కారమయ్యేలా కృషి చేస్తుందని తెలిపారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతిరెడ్డి, వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షుడు జక్కం దామోదర్, చక్రవర్తులు, గౌస్‌పాషా పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ చోరీ.. డబ్బులు మాయం!

శాయంపేట, ఏప్రిల్ 26 : సెల్‌ఫోన్‌ను దొంగిలించిన వ్యక్తి అందులోని డబ్బులను ఫోన్‌పే ద్వారా కాజేసిన ఘటన గట్లకానిపర్తి గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై జక్కుల పరమేశ్ కథనం ప్రకారం.. గట్లకానిపర్తి గ్రామానికి చెందిన వలుగుల సంతోష్‌బాబు గ్రామంలో ఓ పెళ్లికి హాజరయ్యాడు. సెల్ ఫోన్‌ను తన ద్విచక్రవాహనం పౌచ్‌లో పెట్టి పెళ్లిలో అన్నం వడ్డించాడు. తర్వాత బండి పౌచ్‌లో చూడగా సెల్ ఫోను కనబడలేదు. దొంగిలించిన వ్యక్తి ఫోన్ పే ద్వారా తన అకౌంట్లోని రూ.19,420లు కాజేశాడని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

వడదెబ్బతో ఆటోట్రాలీ డ్రైవర్ మృతి

చంద్రమౌళి(ఫైల్)

కమలాపూర్, ఏప్రిల్ 26: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన ఆటోట్రాలీ డ్రైవర్ కొయ్యడ చంద్రమౌళి(45) వడదెబ్బతో శనివారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రమౌళి ఉదయం ఆటో ట్రాలీ నడుపుకొంటూ కూలీలను తీసుకుని పరకాల వెళ్లి తిరిగి వచ్చాడు. అనంతరం దేశరాజ్‌పల్లికి కిరాయికి పోవడంతో తీవ్ర అస్వస్థతకు గురై ఆటో ట్రాలీలోనే మృతిచెందాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. పేదకుటుంబం కావడంతో ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

కర్రెగుట్టలో కాల్పులు నిలిపివేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో చర్చలు జరపాలి
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర నేత ప్రొఫెసర్ హరగోపాల్


మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 26 : ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టలో కాల్పులను కేంద్రం ప్రభుత్వం నిలిపివేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర నేత ప్రొఫెసర్ హరగోపాల్ కోరారు. పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. మధ్యభారతంలో ఆదివాసీల హననాన్ని ఆపాలని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలన్నారు. మావోయిస్టు-కేంద్రం మధ్య జరుగుతున్న పోరాటంలో ఆదివాసీలు బలవుతున్నారని, బ్రిటీష్ కాలం నుంచి మావోయిస్టు పార్టీ ఉన్నదన్నారు. మావోయిస్టు పార్టీ లేఖలు రాసినప్పటికీ కర్రెగుట్టను వేలాది మందితో ముట్టడించడం సరికాదని, యుద్ధం అపాలని, సమాజం కోరిక మేరకు కేంద్రం ముందుకురావాలన్నారు. పోలీస్ క్యాంపులతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నిండిపోవడంతో అమాయక ఆదివాసీలకు పోలీస్ బుల్లెట్లకు బలికావడమే తప్ప సురక్షితంగా జీవించడానికి వేరే మార్గమే లేదన్నారు. మధ్యభారతంలో అపారమైన విలువైన ఖనిజ వనరుల కోసం దేశ, విదేశీ వాణిజ్య, సామ్రాజ్యవాదులు కార్పొరేట్లతో ఒప్పందాలు (ఎంవోయూ)లు చేసుకొని అందులో భాగంగా ఆదివాసీలకు అండగా, రక్షణగా ఉన్న మావోయిస్టులను అంతం చేసే అప్రజాస్వామిక కేంద్రీకృత పాలన కొనసాగిస్తున్నదన్నారు. ప్రజలను ప్రభుత్వమే చంపడం మంచి పరిణామం కాదని, గతంలో సుప్రీంకోర్టు కూడా తెలిపిందన్నారు. ఇన్నారెడ్డి, రవిచందర్, తిరుపత య్య, వెంగళ్‌రెడ్డి, జనగం కుమారస్వామి, రమేశ్‌చందర్, శాంతి, గంగాధర్, రవీందర్, సుదర్శన్, కొడారి కుమారస్వామి, రామ, చంచు రాజేందర్, డాక్టర్ కృష్ణ కొణితం, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులతో నివాళి

న్యూశాయంపేట, ఏప్రిల్ 26 : ఉగ్రదాడుల్లో మృతిచెందిన వారిని స్మరిస్తూ హంటర్ రోడ్డులోని నందిహిల్స్ కాలనీవాసులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కాలనీ నుంచి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి నివాళులర్పించారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నందిహిల్స్ కాలనీ వాసులు

'సుమతీరెడ్డి'లో ముగిసిన శ్రీథమ్ వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

హసన్‌పర్తి, ఏప్రిల్ 26 : సుమతీ రెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీథమ్ వేడుకలు శనివారం రాత్రి ముగిశాయి. కళాశాల చైర్మన్ వరదారెడ్డి, ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుతారన్నారు. వ్యాపార మెళకువలు, లాభనష్టాలు తెలుసుకోవడం కోసం విద్యార్థులు వివిధ స్టాల్స్ సొంతంగా నిర్వహించేందుకు అవకావం కల్పించామన్నారు. ఈ వేడుకల్లో హైదరాబాద్ బ్యాండ్ ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు సుదర్శన్, మహేందర్, శ్రీవాణి, ఏవో వేణుగోపాలస్వామి పాల్గొన్నారు.